కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ శుక్రవారం 6 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 247, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ సోయం

మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు సైతం టీపీసీసీ మహేష్ గౌడ్ సమక్షంలో చేరికలు



2

## థియేటర్‌లో తొక్కిసలాట మహిళ మృతి



2

# ఇందిరమ్మ రాజ్యంలో... ఎమర్జెన్సీ పాలన

**ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు.. రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు**

- మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్
- పోలీసుల అదుపులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- ఇది ప్రజా పాలన కాదు రేవంత్ రెడ్డి రాక్షస పాలన
- కేసులు ఎత్తేసి తక్షణమే విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- పోలీస్ స్టేషన్‌లో హరీష్ రావును పరామర్శించిన కవిత
- కేసులు ఎత్తేసి విడుదల చేయాలని ఎమ్మెల్యేలు నేతల డిమాండ్



హైదరాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోద్కెంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారా హిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ..మిగతా 2లో

### అరెస్టు చేయకుండా దర్యాప్తు చేయండి

దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచన
హరీశ్‌పై ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్‌కు నోటీసులు
ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్

2



## వేగవంతంగా పోలవరం పనులు

**గతంలో చంద్రబాబు హయాంలో 71.93 శాతం పనులు పూర్తి**
**జగన్ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి**
**70 వేల కోట్లకు చేరనున్న పోలవరం వ్యయం: కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి**

*ప్రాజెక్టు పూర్తి అయితే 7.2 లక్షల ఎకరాలకు సాగు నీరు. 28.5 లక్షల మందికి తాగు నీరు 960 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తి*

అమరావతి డిసెంబర్ 5 (నిఘా న్యూస్): చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తానని కేంద్రమంత్రి తెలిపారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. ఢల్లీలో గృహప్రవేశం సందర్భంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మీడియా ప్రతినిధులకు గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. దీంతో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిదని దీనిని 2027 నాటికి పూర్తిచేస్తామని ఢల్లీలో కేంద్రమంత్రి తెలిపారు. కాగా జనవరి నుంచి ..మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం

**మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సంతకాలు**



అమరావతి డిసెంబర్ 5 (నిఘా న్యూస్): ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ..మిగతా 2లో

## ధాన్యం కొనుగోళ్లపై చంద్రబాబు సమీక్ష



ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు
ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు
1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు
సీఎం చంద్రబాబు వెల్లడి

2

## మహా సీఎంగా ఫడ్నవీస్

**ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం**
**డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం**
**హాజరైన చంద్రబాబు, నితీష్ కుమార్, అంబానీ సచిన్ తదితరులు**



ముంబై, డిసెంబర్ 5 (నిఘా న్యూస్): ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు ..మిగతా 2లో

## కాలుష్యం కాటు నుండి హైదరాబాదును కాపాడుదాం




**కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ**
రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో మూడు వేల ఎలక్ట్రిక్ బస్సులు
ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం
రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్): మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాది లోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా ..మిగతా 2లో

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు మొబైల్ యాప్

**మొత్తంగా 4.5 లక్షల ఇండ్ల నిర్మాణం**
**ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు**
**పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడిరచి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి ..మిగతా 2లో



2

## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్



2

## కేంద్ర బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు
యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా నియామకాలు
కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి




## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం

మొదటి పేజీ తరువాయి...

ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకు పోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.

## కేంద్ర బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

**న్యూఢిల్లీ డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడిరచింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడిరచారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో అత్యధికంగా సీఆర్‌పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడిరచారు.

## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

### ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్

**శ్రీహరికోట డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు. శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిటైట్లతో ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడిరది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదల్కొంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే, కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ పాలన

మొదటి పేజీ తరువాయి...

దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు, రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా



కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు. పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు. చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసుల పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు. సూటుకేసులు మీకు అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి తోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## అరెస్టు చేయకుండా దర్యాప్తు చేయండి

**హైదరాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోద్కెన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోద్కెన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూల్కె 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగ స్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోద్కెంది. రెండో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోద్కెంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీ డియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోద్కెంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోద్కెంది. ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని విమర్శించారన్న కారణంతో కేసు నమోదు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడిరచారు. 1.51 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడిరది. నిబంధనల ప్రకారం తేమ శాతం 17 అయితే.. దీనికి మరో 5 శాతం కలిపి రైతులకు మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని మిల్లర్లను ప్రభుత్వం ఆదేశించింది. రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించింది.ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కంకిపాడు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ, నగదు చెల్లింపు ప్రక్రియపై రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ అవస్థలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ధాన్యం ధరను తగ్గిస్తున్నారని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తేమ నెపంతో మద్దతు ధర కంటే మూడు వందల మేర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై ఏపీ ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. వికేంద్రీకరణ విధానంలో రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈ- పంట, ఈకేవైసీ ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కామన్ వెరైటీ ధాన్యం కనీస మద్దతు ధర రూ.2,300, గ్రేడ్ ఏ రకం కనీస మద్దతు రూ.2,320 చెల్లించాలని స్పష్టం చేసింది. ఖరీఫ్ సీజన్‌లో 37లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## కాలుష్యం కాటు నుండి హైదరాబాదును కాపాడుదాం

మొదటి పేజీ తరువాయి...

క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడిరచారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు ఆరు గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికకు మొబైల్ యాప్

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పద్కెనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడిరచి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడిరచారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో%చి% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%చి% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%చి% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ సోయం

**ఆదిలాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మాజీ ఎంపీ సోయం బాపురావ్' కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురు వారం హైదరాబాద్ లో ఆయన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు. బీ జేపీని వీడిన మాజీ ఎంపీ సోయం బాపురావ్ కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీ సోయం వెంట బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు సై తం కాంగ్రెస్ లో చేరారు. అసిఫాబాద్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్సభ స్థానం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యాడు, పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చిన సోయం బాపురావ్, అత్రం సక్కులు అనూహ్యంగా గురువారం తమ తమ పార్టీలకు రాజీనామ చేసి కాంగ్రెస్ లో చేరిపోయారు. మాజీ ఎంపీ సోయం బాపురావ్ పార్టీ మార్పుపై ముథోల్ నియోజక వర్గ వ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. స్థానిక సంస్థల ఎ న్నికలు సమీపిస్తున్న వేళ మాజీ ఎంపీ సోయం, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కులు కాంగ్రెస్ లో చేరడం ఆ పార్టీకి ప్రయోజనం చేకూరె పరిస్థితులు నెలకొన్నాయి.

## వేగవంతంగా పోలవరం పనులు

మొదటి పేజీ తరువాయి...

కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభంకాబోతోంది. దీన్ని 2026 మార్చి కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 70వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా ఉండబోతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయి. అయితే రివర్స్ టెండర్ కారణంగా పదిహేడు నెలల పాటు నిలిచిపోయాయి. జగన్ పాలనలో ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగని పరిస్థితి. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 71.93శాతం 2014-2019 మధ్య టీడీపీ హయాంలో పూర్తి అయితే, ఆ తరువాత ప్రభుత్వ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని పార్లమెంటులో గణాంకాలను అందజేశారు. 2024-25లో రూ.12,500 కోట్లు నిధులపై కేంద్రం దృష్టిసారించింది. ఈ నిధులతో డయాఫ్రంవాల్‌తో పాటు పలు కీలకమైన పనులను పూర్తి చేయనున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా పూర్తి అవుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనేది కేంద్రం మాట. పాత డయాఫ్రం వాల్ నష్టపోవడంతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.1200 కోట్లు అవసరం అవుతాయని కేంద్రం అంచనా వేసింది. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం రూ.31,500 కోట్లు అవసరం అవుతాయని సర్కార్ నిర్ణయించింది. దాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. వరదల సమయంలో నీటి లీకేజ్ ప్రధాన సమస్యగా ఉండటంతో దీనికి నూతన సాంకేతికతను ఉపయోగించనున్నారు. 2019- 24 మధ్య వైసీపీ హయాంలో ప్రాజెక్ట్ నిధులు సరైన విధంగా వినియోగించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 7.2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాకుండా 28.5 లక్షల మందికి తాగు నీరు అందుతుంది. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రయారిటీగా భావిస్తోంది.

## థియేటర్‌లో తొక్కిసలాట మహిళ మృతి

**హైదరాబాద్ డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది. తొక్కిసలాటలో తల్లీకొడుకు స్పృహ కోల్పోయారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి పరిస్థితి అదుపు తప్పింది. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి అనేక వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వీడియోలో ప్రేక్షకులు థియేటర్ ప్రాంగణాన్ని ముంచెత్తడం కనిపిస్తుంది. ఈ ఘటనలో బాలుడు శ్రీతేజ్ స్పృహ తప్పిపడిపోవడం కనిపిస్తుంది. పోలీసు అధికారులు బాలుడిని తీసుకొచ్చి, చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాలుడి ఛాతిపై చేతులతో సీపీఆర్ చేసి, బాలుడి చేతులు, కాళ్ళను రుద్దడం వంటివి చేశారు. అనంతరం బాలుడిని బేగంపేట్ కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## మహా సీఎంగా ఫడ్నవీస్

మొదటి పేజీ తరువాయి...

హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపార వేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ-శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్దతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.




మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామ వాస్తవ్యులు వడ్డే అశోక్, ఇతని సహోదరుడిని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

-మనోహరాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):

# బెడ బుడగ జంగం కులాన్ని.. షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలి

- ఏపీ ప్రభుత్వ ప్రతిపాధనను ఆమోదించాలి.
- కేంద్ర మంత్రికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని ఢిల్లీలో కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కు నంద్యాల ఎంపీ, డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులం చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సమూహం అని, కేంద్ర స్థాయిలో షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉన్నదన్నారు. బేడ బుడగ జంగం కులం ఒక సంచార సమాజం, మానవ శాస్త్ర, సాంస్కృతిక లక్షణాలలో విభిన్నమైనదని. వీరి పూర్వీకులు జీవనోపాధి కోసం వివిధ సరిహద్దు ప్రాంతాలకు వలస వచ్చారని. శతాబ్దాలుగా, వారు జానపద కళలను ప్రదర్శిస్తున్నారని, కానీ వారి సంచార జీవనశైలి కారణంగా, వారు ఏ నిర్దిష్ట గ్రామ సమాజంలో కలిసి పోలేదన్నారు. ఇది సామాజిక హోదా, ఆర్థిక శక్తి లేదా రాజకీయ ప్రాతినిధ్యం లేని తీవ్ర దుర్బలమైన స్థితిలో సమాజాన్ని వదిలివేసిందని. సమాజం విద్యలో వెనుకబడి అత్యంత పేదరికంలో ఉందని. వారి కష్టాలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెడ బుడగ జంగం కులస్థులకు న్యాయం చేసేందుకు నిబద్ధతతో కృషి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2019, 2023లో ఆ వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ఆమోదం తెలుపుతూ, వారి రిజర్వేషన్ హక్కులను పరిష్కరిస్తూ తీర్మానం చేసిందని కేంద్రమంత్రి కి వివరించారు. సంఘం ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాలు దీనికి మద్దతు ఇచ్చాయని, ఇటీవలి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపబడింది, దీని కింద 61లోని ప్రాంతీయ భేదాల చట్టం 2002 సవరణ కోసం ఒక నివేదిక సమర్పించబడింది. బెడ బుడగ జంగం కులానికి షెడ్యూల్డ్ రిజర్వేషన్ హక్కులు కల్పించండని. అయినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఈ ప్రయత్నాలు ఆమోదాలు ఉన్నప్పటికీ, సంఘం ఇప్పటికీ భారత ప్రభుత్వం నుండి తుది ఆమోదం కోసం వేచి ఉందన్నారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చే హక్కును కల్పిస్తూ నిర్ణయం తీకుకుంటారని, ఈ విషయంలో అవసరమైన చర్యను వేగవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## ఉప్పల్ లో 2కె రన్

### ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా క్రీడాకారులకు సన్మానం



**ఉప్పల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రజా పాలనకు ఏడాది అవుతున్న సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ నుండి ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వరకు 2కె రన్ ఏర్పాటు చేశారు. ఈ రన్‌లో హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వివిధ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ కమీషనర్, కార్పొరేటర్ రజిత రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఏ ఎమ్ హెచ్ ఓ.మైత్రేయి ఈ.ఈ.హరి లాల్ ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, లింగంపల్లి రామకృష్ణ, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జీతు నరేష్ తో పాటు అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

### మాజీ మేయర్ జక్క పుట్టినరోజు వేడుకలు



**మేడిపల్లి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పీర్జాదిగుడా మున్సిపల్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం సాయి సురక్ష వృద్ధ ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ లను వృద్ధులకు అందించారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కార్పొరేటర్లు మహేష్, మధుసూదన్ రెడ్డి, మాధవి,రఘుపతి రెడ్డి, కో ఆప్షన్ నదియజవిద్ ఖాన్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు నిర్మల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఆదరణ సేవా సంస్థకు మదర్ థెరిసా అవార్డు




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన మదర్ థెరిసా ఫౌండేషన్ నిర్వాహకులు పొద్దుటూరు పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సేవలను గుర్తించి పోరుమామిళ్ళ పట్టణం నందు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణకు మదర్ థెరిసా సేవా రత్న అవార్డు ముఖ్యఅతిథి ఏ.పి.ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి, చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సేవా మూర్తి మదర్ థెరిసా ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమ సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన మదర్ ఫౌండేషన్ వారికి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు తమ సంస్థకు సహకరించిన ప్రతి ఒక్కరికి చెందుతుందని వివరించారు.

## గొర్రెను తప్పించబోయి వ్యక్తి మృతి



**వెల్దుర్తి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పని నిమిత్తం శివంపేట నుండి వెల్దుర్తి గ్రామానికి బైక్ పై వెళ్లే క్రమంలో వెల్దుర్తి గ్రామ సమీపంలో సంఘటన చోటు చేసుకుంది. శివంపేట నివాసి తన పని నిమిత్తం బైక్ పైన వెల్దుర్తికి వెళ్తుండగా ఒక గొర్రె బైకుకు అడ్డు రావడంతో గొర్రెను ఢీ కొట్టి తను బైక్ నుండి కింద పడిపోవడంతో తలకు భారీ గాయం కావడంతో రక్తపు మడుగయ్యింది. ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనస్థలికి పోలీసులు చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రొద్దుటూరులో చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ సర్వే



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు మండల, పట్టణ పరిధిలోని తాళ్లమాపురం, బొల్లవరం, లింగారెడ్డి కొట్టాల, కొత్రపాడు, ఎస్ ఎస్ వి హైస్కూల్, అమృత గార్డెన్స్ నందు యన్ సి డి సి డి, కాన్సర్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ సర్వేలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వే లో భాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారందరికి రక్త పోటు (బి పి), మధుమేహం (షుగర్ ), నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార కాన్సర్ వ్యాధులకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారు. ముందస్తు పరీక్షలు చేయించు కోవడం వలన వ్యాధిని గుర్తించి తగిన చికిత్స తీసుకోవచ్చునని, ప్రస్తుతం ఎక్కువగా బి పి, షుగర్, కాన్సర్ వ్యాధులు వస్తున్నాయని కావున వాటి వలన ఎక్కువ అనారోగ్యమునకు గురివుతున్నారని, అందులో ముఖ్యంగా కాన్సర్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, కాన్సర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు చేయించుకొని గుర్తిస్తే వ్యాధి నయం అవుతుందని, కావున ప్రజలందరూ తమ సిబ్బంది ఇంటి దగ్గరికి వచ్చినపుడు సహకరించి ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా వుండాలని అలాగే రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం లో ప్రతి శనివారం అంగన్వాడీ కేంద్రంలో 6 నెలలు మొదలుకొని 5 సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలను ప్రతి గురువారం స్కూల్ ల నందు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలలో బాల్యంలో వచ్చే వ్యాధులను, ఆరవ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పిల్లలలో కౌమార ఆరోగ్యం గురించి స్క్రీనింగ్ చేస్తారని, పుట్టుక లోపాలు అంటే పెదవి చీలిక, అంగిట్లో చీలిక, చిన్న తల, పెద్ద తల, సంక్రమిత కంటి పొర,సంక్రమిత గుండె జబ్బులు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, అలాగే బాల్యంలో వచ్చే వ్యాధులు ఏవి అనగా చర్మ వ్యాధులు, చెవి సంబంధిత సమస్యలు, శ్వాస కోస వ్యాధులు, మూర్ఛ వ్యాధి, దంత సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు మొదలగునవి, పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం కావున పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ భరత్ నారాయణ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ నిఖిల, ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు,సి హెచ్ ఓ కృష్ణమ్మ, కోఆర్డినేటర్ నవీన్, సూపర్ వైజర్ రాఘవ, సి ఓ సుబ్బారెడ్డి, ఏఎన్ఎం, ఆశ పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్టాండ్ లో దుర్గంధం: సిపిఐ




**కరీంనగర్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** కరీంనగర్ ప్రధాన బస్టాండ్ లో మురుగు కాలువలు తీయకపోవడం వల్ల డ్రైనేజీ నుండి తీవ్ర దుర్వాసన వస్తుందని దీంతో వివిధ ప్రాంతాల్లోకి ప్రయాణం చేసే ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం సెప్టిక్ ట్యాంకులు డ్రైనేజీలు బస్టాండ్ లో నిర్మించారని ఈ సెప్టిక్ ట్యాంక్ డ్రైనేజీలలోకి బస్టాండ్ లోని హోటల్స్, లాడ్జ్ లలోని వ్యర్థ పదార్థాలు ఇందులోకి వదిలి వేయడం వల్ల భరించలేని దుర్వాసన వస్తుందని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఆర్టీసీలో సానిటేషన్ చేయడం కోసం ఒక ప్రత్యేక విభాగం ఉందని కానీ వారు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రోజు వేలాది మంది వచ్చే బస్టాండ్ లో మూతికి బట్ట కట్టుకుంటేనే వెళ్లే దుస్థితి నెలకొందని తెలిపారు. ఈ డ్రైనేజీలో బస్టాండ్‌లోని హోటల్ యజమానులు ఇస్టారీతిగా వ్యర్థ పదార్థాలు వేసి దుర్వాసనకు ప్రధాన కారణంగా మారుతున్నారని వీరిపై చర్యలు తీసుకొని వెంటనే ఆర్టీసీ అధికారులు బస్టాండ్ లో దుర్వాసన నివారించాలని వారు డిమాండ్ చేశారు. రవాణా శాఖ మంత్రి ఉన్నస్వంత జిల్లాలోనె బస్టాండ్ ఇంత దుర్వాసన వెదజల్లడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మల్లాపూర్ చౌరస్తాను మూసి వేయడం తగదు

### మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు డిమాండ్




**మల్లాపూర్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అధికారులు మల్లాపూర్ చౌరస్తాను డివైడర్లతో మూసివేయడం పట్ల మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చౌరస్తాను మూసివేయడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 100 సంవత్సరాల నుండి ఉన్న చౌరస్తాను ట్రాఫిక్ నియంత్రణ పేరుతో చెప్పా పెట్టకుండా చౌరస్తాను మూసి వేయడంతో మల్లాపూర్ ప్రజలు అయోమయానికి లోనవుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అధికారులు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి సవ్యంగా ట్రాఫిక్ సాగుతున్న చౌరస్తాను డివైడర్లతో మూసివేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మల్లాపూర్ ప్రజలు అటువైపు వెళ్ళాలన్నా ఇటువైపు వెళ్ళాలన్నా దాదాపు కిలోమీటర్ దూరం వెళ్లి యూటర్న్ తీసుకుని రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూటర్న్ తీసుకోవాలంటే అటు మల్టీ స్టీల్ పరిశ్రమ వరకు, ఇటు అర్పిత హాస్పిటల్ వరకు కిలోమీటర్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఈ విషయమై తక్షణమే ఆలోచించి మల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన డివైడర్లను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్




**వేములవాడ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణ కేంద్రంలో గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో చాలామంది నిరుపేదలు ఇల్లు లేకుండా ఉన్నారని వారందరికి వెంటనే లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయం నుండి డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని చాలా రోజులుగా సిపిఎం పార్టీ పేదల పక్షాన ప్రభుత్వాలపై పోరాటం చేస్తుందని అయినా గాని పాలక ప్రభుత్వాలకు పేదల మీద ప్రేమ కలగడం లేదని అన్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి గత ప్రభుత్వ హయాంలో బస్సు డిపో దగ్గర ఉన్న అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూమ్ లను వాడుకలోకి తీసుకొచ్చి నిర్మించి పేదలకు ఇవ్వాలని అన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించి వదిలేసిన డబల్ బెడ్ రూములు శిథిల వ్యవస్థకు వచ్చాయని అయినా గాని వాటిని పట్టించుకున్న నాథుడే కరువయ్యారని మండిపడ్డారు వెంటనే వేములవాడ పట్టణంలో ఇల్లు లేని దాదాపు 3 వేల మంది పేదలకు మొదటి దశలోనే ఇల్లు కట్టించి వారిని ఆదుకోవాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్, నాయకులు చిలుక బాబు, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ జన్మదిన సందర్భంగా కర్మన్ ఘాట్ లోని ధ్యానాంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ గురు స్వామి, శివరాజ్ రెడ్డి దేవా నాయక్ శివారెడ్డి జ్ఞానేశ్వర్ మని తేజ తదితరులు పాల్గొన్నారు.

-ఎల్బీనగర్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):

## చంద్రబాబును కలిసిన గురువారెడ్డి

### అక్రమ కేసులు ఎత్తివేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం సీనియర్ నేత రెడ్డివారి గురువారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా పార్టీ నాయకులపై ఉన్న అక్రమ కేసులు, కార్యకర్తలకు రావలసిన పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదిక అందజేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గ పరిస్థితులను వారికి వివరించారు. అదే విధంగా ప్రతిపక్షంలో ఐదు సంవత్సరాల పాటు కష్టపడ్డా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు.

## నిజాంపేట్ లో ప్రపంచ నేలతల్లి దినోత్సవం



**నిజాంపేట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ లో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులకు ప్రపంచ నేల పరిరక్షణ గురించి అవగాహన సదస్సు పాల్గొన్న ఏడిఏ నూతన్ కుమార్ మాట్లాడుతూ నేల సారాన్ని కాపాడుకొని సేంద్రియ ఎరువు ఎక్కువగా వాడాలని పచ్చి రొట్ట జీలుగు జనము పిల్లి పెసర మినుము పెసర పంటలను సాగు చేసి కలియ దున్నాలి, సూక్ష్మ పోషకాలు కొరతను మట్టి నమూనా పరీక్షల ద్వారా గుర్తించి సహజ పద్ధతిలో తీర్చాలని సూచించారు. కావున భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి సూచించారు నేల మానవ సంపద దాని కాపాడటమే భవిష్యత్తుకు భద్రత పేర్కొన్నారు. మానవ తప్పిదం మనగడకు ప్రమాదం. మానవ జీవ మనగడకు నేలే ప్రధానం. ఆహారం ఆవాసం అందించే నేల తల్లిని కృత్రిమ రసాయనాలు పారిశ్రామిక వ్యర్థాల ద్వారా సారం కోల్పోతుంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియా బేగం ఏఈఓ వంశీకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి భక్తులకు అన్న ప్రసాద వితరణ



**గోల్నాక, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాడబోయిన వినోద్ కుమార్ గంగపుత్ర, రాజ రాజేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు రామరాజు, కోశాధికారి సంతోష్, మేనేజర్ గోవింద్ రాజ్, అంజలి దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ లో ప్రతి గురువారం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకునే వారు, దేవాలయ కమిటీని సంప్రదించాలని వారు కోరారు.

# వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

### ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మార్గశిర మాసం సందర్భంగా వైష్ణవ క్షేత్రాలకు ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ గత కార్తీక మాసం సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో నుండి శైవ క్షేత్రాలకు బస్సు సర్వీసులు నడిపిన చందంగానే ప్రస్తుతం మార్గశిర మాసం సందర్భంగా ప్రొద్దుటూరు నుంచి ద్వారకా తిరుమల, అంతర్వేది, గొల్లల మామిడాల, అప్పనపల్లి, అన్నవరం వైష్ణవ క్షేత్రాలకు ఈనెల 13, 20, 27 తేదీలలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బస్ సర్వీసును నడుపుతున్నామని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు డిపో లో సంప్రదించాలని తెలిపారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడికి నిరసన



**పెబ్బేరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా బంగ్లాదేశ్ ప్రధాని చిత్రపటానికి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హైందవ జాతిపై అక్కసుతో అనేక మంది ముష్కరులు ఇష్టారాజ్యంగాహింసకు దిగుతున్నారని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన నిలిపివేయాలని, దేవాలయలపై దాడులు, హిందువులపై మారణహోమం ఆపాలని కోరారు. కార్యక్రమంలో హిందూజాగృత సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.పూజ వివాహ వేడుకలు



**వికారాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ సిందే అనురాధ సిందే దంపతుల కూతురైన డాక్టర్ పూజ వివాహం శ్రీనివాస్ తో వికారాబాద్ జిల్లా పరిధిలో మన్నెగూడ జె.కె ఫంక్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ వివాహ వేడుకల్లో జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ చందర్, ఫారెన్సిక్ మెడిసిన్ డాక్టర్ దశరథ్, జిల్లా పరిధిలోని డాక్టర్లు, బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# 15 లక్షలతో సిఫిల్ కాలనీ రోడ్డు నిర్మాణం


### పనులు ప్రారంభించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి సిఫిల్ కాలనీలో 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిషోర్,సిఫీల్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కృష్ణ, ఓం రాజ్, సోమయ్య, శేషగిరి రావు, చంద్రకళ, చంద్రకాంత్, పెడి రాజు, సుష్మిత, కిరణ్ కుమార్, సంధ్యా, వనమాల, వీణ, వెంకటేశ్వర్లు, మాధవి, నాగేశ్వర్ రావు తదిరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువత

### డిగ్రీ కళాశాలలో గోడపత్రిక ఆవిష్కరణ



**మల్కాజిగిరి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిరోధక గోడ పత్రికలను విడుదల చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం దేశ భవితవ్యానికి గొడ్డలిపెట్టని, నేడు యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఇది చాలా ఆందోళన కలిగించే అంశమని, యువత పూనుకుని సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.జి.ఎన్.జగన్, డా హరిత, డా ప్రదీప్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం

**తూప్రాన్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని లింగారెడ్డి గార్డెన్స్ లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ కోఆర్డినేటర్ పారిజాతం నరసింహరెడ్డి హాజరైనారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పునాదులు కాబట్టి వారిని గౌరవించుకోవలసిన భాధ్యత మన పైన ఉన్నదని కొనియాడారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలి. వీరి ద్వారా అర్హులను గుర్తించాలని కోరారు. ఎవరైతే పేదలు, ఇండ్లులేని వారికి, కాలి స్తలం ఉన్నవారికి అవకాశం కల్పిస్తామని తెలియచేసారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మమిండ్ల జ్యోతి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు పునాదులు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ కాబట్టి ఎక్కువ శాతం పేద మధ్యతరగతి వర్గాలకు గొప్పావకాశం ఉంటుదంటూ రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ పథకాలను గ్రామ గ్రామాన తెలియచేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని జరుగబోయే ఎన్నికలలో విజయం సాధించే విధంగా కృషి చేయాలని మన కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను సరైన రీతిలో చెప్పలేక పోతున్నామని అందుకనుగుణంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



మమిండ్ల కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్స్ రవీందర్ గుప్తా, నారాయణ గుప్తా, రవీందర్ రెడ్డి, బాణోత్ రాజు, కుమ్మరి రఘుపతి, సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, జింక మల్లేష్, మనోహారాబాద్ మండల ప్రసిడెంట్ మల్లారెడ్డి, ర్యాకల్ కృష్ణ, యంజాల స్వామి, పెంట గౌడ్, మల్లారెడ్డి, మెట్టెలు ఆంజనేయులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**కడప, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు నేటి నుండి ప్రొద్దుటూరు పట్టణ, మండల వ్యాప్తంగా జరగనున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు అన్నింటికీ పరిష్కార మార్గం చూపడానికి ఈనెల 6వ తేదీ నుండి వచ్చేనెల జనవరి 8వ తేదీ వరకు గ్రామాలు, మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రజలు రైతులు వారి సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందవచ్చు. ప్రతి ఇంటికి వీఆర్వో, ఆర్ ఐ, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది రికార్డులతో వచ్చి మీకు సంబంధించిన వివరాలను తెలియజేస్తే, వాటిని పరిశీలించి ఏవైనా మార్పులుంటే వాటిని విచారణ చేసి సరి చేస్తారు. భూ రికార్డులకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించుకున్న తర్వాత ప్రజల నుండి ఆమోద పత్రం తీసుకోనున్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ సిబ్బంది అర్జీలకు స్వీకరించి ఫిర్యాదు దారునికి రసీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేస్తారు. అలాగే పట్టాదారు రైతు ఆధారు నెంబరు, ఫోన్ నెంబరు, సర్వే నెంబరు లాంటి అంశాలను పరిశీలించుకోవచ్చు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు దొర్లినా వాటిని మార్పులు చేస్తారు. పెద్ద గ్రామాలు, మండలాలలో రెండు రోజులకు పైగా గ్రామసభలు నిర్వహిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాలలో జరిగే ఈ సదస్సులు నేడు తొలి రోజు కామనూరు గ్రామంలో, 9వ తేదీ దొరసానిపల్లి, 10 ఉప్పరపల్లి, 11 చౌడూరు, 12 ప్రొద్దుటూరు, 13 గోపవరం, 17 కొత్తపల్లి, 18 కల్లూరు, 19 చౌరెడ్డి పల్లె, 20 నంగనూరు పల్లె, 21 పెద్ద శెట్టి పల్లె, 26 బొల్లవరం, 27 తాళ్ళమాపురం, 28 రేగళ్లపల్లె, 31 యర్రగుంట్ల పల్లె, జనవరి 2 మోడమీదిపల్లె, 3 రామేశ్వరం, 4 రంగసాయిపురం, 7 ప్రొద్దుటూరు అర్బన్ ప్రాంతాలలో నిర్వహించనున్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోని వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్

### కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్

**ముస్తాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి సందర్శించారు.భోజనం సరిగా పెడుతున్నారా లేదా విద్యాబోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గురుకులం లోపలికి వెళ్లడానికి ప్రిన్సిపాల్ అనుమతించలేదని ఇట్టి విషయమై ఎంఈఓ రాజిరెడ్డికి ఫోన్ చేయగా పార్టీ నాయకులు గురుకులం తనిఖీ చేయడానికి పై నుండి మాకు ఎలాంటి అనుమతి లేదని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఎవరిని కూడా గురుకులాల సందర్శన చేయకుండా, విద్యార్థుల సమస్యలు బయటకు తెలియకుండా గురుకులాల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని, విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిర్వీర్యం చేస్తున్న తీరును ఖండిస్తున్నామని వెల్లడించారు. గురుకులాల్లో అక్కడక్కడా విద్యార్థులు పిట్టల్ల రాలిపోతున్నా ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మనోహర్ హెచ్చరించారు. శీలం స్వామి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు



బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఉన్నత చదువులు చదవాలని వెయ్యి గురుకులాలు ప్రారంభించిన ఘనత కేసీఆర్ దేనన్నారు. కాని పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ పిల్లల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, మండల ఇన్చార్జ్ గాడిచర్ల భరత్, మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాకుళం, డిసెంబరు 5 (నిఘా న్యూస్):** ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.తిరుపతిరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.అప్పలరాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇరవై తొమ్మిది వేలు అమలు చేయాలని, వారాంతపు సెలవులు,జాతీయ సెలవులు అమలు చేయాలని,విధి నిర్వహణలో ప్రమాదశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రమాదవశాత్తు అంగవైకల్యం చెందిన వారికి అయిదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తూ వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగ ఉపాధి కల్పించాలని,పదిహేను సంవత్సరాలు సర్వీసులో పైబడినటువంటి కార్మికులకు క్రమబద్ధీకరించాలని,నాన్ టెక్నికల్ వర్కర్స్ కు ఇరవై నాలుగు వేల అయిదు వందలు కనీస వేతనం ఇవ్వాలని,మా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాలు ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అందరూ నిరవధిక సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు,మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్



యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై.శ్యామల రావు, ఆర్.సతీష్ కుమార్, నాయుకులు కె.కిషోర్, డి.రామారావు, రాజేశ్వరి, జయశ్రీ, కరుణ, మాధురి, లత, ఎం.శ్రీను, చంటి, మున్సిపల్ సానిటరీ మేస్త్రిల సంఘం నుండి ముద్దాడ. రామారావు, షణ్ముఖరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థసారథి,తారక, రామచంద్ర గణేష్,సురేష్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వరల్డ్ ఎయిడ్స్ డే

### హాజరైన టీజీఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్.పి.ప్రసాద్




**మల్కాజిగిరి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ రఘునాథ్ స్వామి, డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంవత్సరాన్ని థీమ్ "టేక్ ద రైట్స్ పాత్ మై హెల్త్, మై రైట్" గా ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి టీజీఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్ పి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రతినిధులు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రముఖులతో దీప ప్రజ్వలన కార్యక్రమం జరిగింది, హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. సభలో డాక్టర్ పి. ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవీ రోగులను ఎప్పుడూ కరుణతో చూడాలని, మానసిక ప్రోత్సాహం అందించాలని చెప్పారు. అలాగే, రాష్ట్రంలోని 30 ఆర్టీ (ఆంటీ రిట్రోవైరల్ థెరపీ) కేంద్రాలు హెచ్ఐవీ బాధితులకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. అనంతరం డాక్టర్ టి.రఘునాథ్ స్వామి నేతృత్వంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన స్పందనతో నిర్వహించిన పోస్టర్-మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే, ఉత్తమ సేవలందిస్తున్న ఎన్జిఓలకు, వాలంటీర్లకు అవార్డు ఇచ్చారు. డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, వోట్ ఆఫ్ థాంక్స్ తెలుపుతూ ప్రసంగిస్తూ హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యమని చెప్పారు. ప్రజలు సత్ఫలితాలను పొందేందుకు ఆరోగ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, అలాగే హెచ్ఐవీ పై శాస్త్రీయ అవగాహన కలిగిన, సానుభూతితో కూడిన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ శోభారాణి, డాక్టర్ సత్యవతి, డాక్టర్ గీతా ప్రసాద్, డాక్టర్ సరస్వతి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ విజయ నిర్మల, డాక్టర్ వెంకట్ నరేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్వర్యంలో మహా పడిపూజ

### భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు



**పటాన్ చెరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** స్వామియే శరణమయ్యప్ప అంటూ వేలాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హరీష్ రావును తక్షణమే విడుదల చేయాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్



**తూప్రాన్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును అక్రమ అరెస్టు హేయమైన చర్యగా భావిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోకపోతే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరిచి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పేరు ప్రఖ్యాతలు పెంపొందించు కోవాలి తప్ప అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా ఇవ్వలేదని ఇక స్థానిక ఎన్నికల విషయంలో గమనిస్తే మీ పార్టీకి ఏ గ్రామంలో ఓట్లు వచ్చే అవకాశాలు లేవని దుయ్య బట్టారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.


# కేజీబీవీకి రోడ్డు సౌకర్యం కల్పించి, ప్రహరీ గోడ నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్




**వేములవాడ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వేములవాడ డివిజన్ కమిటీ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ వేములవాడలో ఉన్న కేజీబీవీ పాఠశాల రోడ్డు కమాన్ నుంచి దాదాపు మూడు కిలోమీటర్లు లోపలికి ఉందని కేజీబీవీకి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం సరిగా లేదని రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని అదేవిధంగా పాఠశాల లోపలికి ఉండడం ద్వారా తల్లిదండ్రులు వెళ్లాలన్న రవాణా సౌకర్యం కూడా లేదని ప్రైవేట్ వాహనాల ద్వారా మూడు కిలోమీటర్లు వెళ్లాలని అత్యవసర సమయంలో రాత్రిపూట రావాలన్న ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని కనీసం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విష పురుగులు వచ్చేటువంటి ప్రమాదం ఉందని అదేవిధంగా బయట వ్యక్తులు, ఆకతాయిలు సైతం పాఠశాల చుట్టుపక్కలకు వెళ్లేటువంటి అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా ఇంకుడు గుంత లేక పోవడం వల్ల మురికి నీరు బయటకువెళ్లి ఈగలు, దోమలు వస్తున్నాయని తద్వారా విద్యార్థులు అనారోగ్యపాలయ్యే ఆకాశం ఉందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి కేజీబీవీకి రోడ్డు సౌకర్యం కల్పించి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కదారి శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**ముస్తాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం అయింది. సభ్యులందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా అవదూత శేఖర్, ఉపాధ్యక్షుడు పెద్దిగారి దేవరాజు ,ప్రధాన కార్యదర్శి మెంగని రాజు కోశాధికారి కడమంచి రవి సంయుక్త కార్యదర్శులు రాజేష్ దేవరాజు రాజు గౌరవ సలహాదారులు మైలారం యాదవ్, దేవేందర్ ,శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ సభ్యులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సంతోష్,రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓయూలోని మోయిన్ చెరువు నుండి మురుగునీరు బాగ్ అంబర్ పేట్ మల్లికార్జున నగర్ లోని ఇండ్లలోకి వచ్చి చేరుతుండడంతో బస్తీ వాసులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కార్పొరేటర్ గురువారం మోయిన్ చెరువు వద్దకు వెళ్లి అక్కడికి ఓయూ అధికారులను పిలిపించి సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):*

## జననీ ఆసుపత్రి ప్రారంభం




**పెబ్బేరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనని ఆసుపత్రిని గురువారం మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రెస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పూజ



**జవహర్ నగర్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నమల్కారం బస్టాండ్ వద్ద పివియం బ్రదర్స్ రమేష్ గురు స్వామి. జగన్ గురు స్వామి, శ్రీనివాస్ గురు స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు మలిపెద్ది సుదిర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పాటలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అలరించాయి మేయర్ శాంతి గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాసగుప్త, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ గొడుగు వేణు, జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, అలగిరి చిత్ర సుబ్రహ్మణ్యం, జమల్పూర్ నవీన్ I.శైలేష్ యాదవ్, కూతడిగో పి,గురు స్వాములు,విరోజు నరేష్ గురు స్వామి, కొమ్మరాజుల వెంకటేశ్ గురు స్వామి, చెన్నారెడ్డి గురుస్వామి, శ్రీమన్ గురుస్వామి, కాసోజు రమేష్ గురుస్వామి, యాకచారి గురుస్వామి మల్కారం గురు స్వాములు, కత్తి స్వాములు మారోజు సోమాచారి, ప్రశాంత్ స్వామి, మల్కారం కత్తి స్వాములు, కన్నె స్వాములు, మల్కారం అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడి సాధించిన రైతుకు సన్మానం



**పెబ్బేరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన వరి సన్నరకాలకు 500 రూపాయల బోనస్ పథకం ద్వారా పెబ్బేరు మున్సిపాలిటీలో అధిక వరి సాగుచేసిన రైతు ఎల్లారెడ్డికి అందిన బోనస్ 1,70,000(లక్ష డెబ్బై వేలు),అధిక మొత్తంలో అతని ఖాతాలో పడటంతో ఎల్లారెడ్డి రైతును పెబ్బేరు మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం రైతు ఎల్లారెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బోనస్ పథకం రైతులకు ఎంతో మేలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సత్యనారాయణ, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్,మైనార్టీ నాయకులు షకీల్, మండలం సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి,వినయ్, రాము, నరేష్ నాయుడు, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రేవంత్ రాక్షస పాలన

- ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదు
- హరీష్ రావు అరెస్టు అక్రమం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖుని చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.గురువారం గచ్చి బౌలి పోలిస్టేషన్ లో బిఆర్ఎస్ పార్టీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్టుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి అక్రమ అరెస్టులు మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆరోపించారు. నిరాధార ఆరోపణలతో హరీష్ రావుపై కేసులు నమోదు చేయడం చేయడాన్ని ఖండించారు. ఈ కేసులు ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీ తగిన శిక్ష అనుభవించక తప్పదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన శాశ్వతం కాదు. నిరాధార కేసులు నమోదు చేసి, అక్రమ అరెస్టులు చేయడం వారి రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. పోలీసులు కాంగ్రెస్ నేతల ఆదేశాల మేరకు పని చేస్తూ రాజకీయ ప్రత్యర్థులను అణగదొక్కే విధానాన్ని అనుసరిస్తున్నారని ఆరోపించారు. అక్రమ చర్యల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు చట్టాలకు లోబడి పనిచేయాలని సూచించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని కోరారు.గత ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ప్రజల సంక్షేమం మరిచిందని తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయించడం సరికాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రశ్నించే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉందని నొక్కి చెప్పారు. రాష్ట ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత

### ప్రసూతి వైద్య నిపుణులు డా.సూర్యశ్రీ



**హైదరాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి (హెచ్.ఓ.డి) డాక్టర్ సూర్యశ్రీ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో తనతోపాటు ప్రసూతి వైద్య నిపుణులు ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టంగా వివరించారు. గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు చేసి బాలింతకు, నవజాత శిశువుకు ఆరోగ్యంగా ఇంటికి పంపించడమే తమ లక్ష్యంగా విధులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కష్టతర కాన్పు అయినా కానీ ప్రసూతి వైద్య నిపుణులు తమ తమ వైద్య అనుభవాన్ని జోడించి సుఖ ప్రసవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వచ్చిన నాటి నుండి ప్రసవం అయ్యే రోజు వరకు వారికి మనోధైర్యం కల్పిస్తూ మీకు సాధారణ ప్రసవమే అవుతుందని చెప్పడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. సాధారణ ప్రసవం కావడానికి అనుగుణంగా వారికి కనీస వ్యాయామం ఆసుపత్రిలోని వ్యాయామ విభాగంలో మిడ్ వైఫ్ నర్సుల చేత చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్య నియమావళిని అనుసరించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి కాన్పుకు ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలూ చేయడంలో ప్రభుత్వ లక్ష్యం మేరకు సఫలీకృతం అవుతున్నామని వెల్లడించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయడం జరుగుతుందని అన్నారు. తనతో పాటు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మమత, డాక్టర్ శ్వేత, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ సరిత, డాక్టర్ రోహిన్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# అందని ద్రాక్షగా.. పరస్పర ఉపాధ్యాయుల బదిలీలు



**కీసర, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉపాధ్యాయులకు సువర్ణ అవకాశం 317 జీవో బాధితులకు రేవంత్ రెడ్డి సర్కార్ భారీ ఊరట కల్పించిన విషయం తెలిసిందే. ఈ మేరకు జీవో 245ను కూడా సర్కార్ విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం స్థానిక కేడర్ మ్యూచ్వల్ ట్రాన్స్ఫర్లను చేసుకోవచ్చు కానీ, ఒకే పోస్టులో పని చేసే ఉద్యోగులు లేదా ఒకే సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు ఒకరి స్థానంలోకి మరొకరు పరస్పర అవగాహనతో ట్రాన్స్ఫర్ అయ్యేందుకు ఉద్యోగులకు ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో మ్యూచువల్ బదిలీల కోసం పెద్ద ఎత్తున బేరాలు సాగుతున్నాయి. కొంత మంది ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా కాసులకు కక్కుర్తి పడుతున్నారు. పరస్పర అవగాహనతో బదిలీలకు అంగీకారం తెలపడానికి మార్కెట్లో కూరగాయల బేరం పెట్టినట్లు,ఒక్కొక విలేజ్ కి ఒక్కొక్క రేటు కుదుర్చుకుంటున్నారు. మేడ్చల్,రంగారెడ్డి,యాదాద్రి జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిమాండ్ మరీ ఎక్కువగా ఉన్న మాట వాస్తవం. ఉపాధ్యాయుల పరస్పర బదిలీలకు వెళ్లాలనుకునే వారు అండర్ టేకింగ్ సర్టిఫికెట్ను సమర్పించాడానికి బహిరంగ మార్కెట్లో 12 నుంచి 15 లక్షలు డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ వృత్తికే కలంకం తెస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 317 జి ఓ ప్రకారం అన్యాయం జరిగిన ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అయిన న్యాయం జరుగుతుందనీ అనుకుంటే ఇటువంటి కేటుగాళ్ల వల్ల మధ్య తరగతి ఉపాధ్యాయులకు అందని ద్రాక్షగా తయారైందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఉపాధ్యాయులపై శ్రద్ధ వహించి మధ్య తరగతి ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా తగు చర్యలు చేపట్టవలసిందిగా పలువురు ఉపాధ్యాయులు మీడియా ముఖంగా తమ గోడును విన్నవించుకున్నారు.

### నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో..

# ప్రాణాలు పోగొట్టు కుంటున్న యువత




- రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత
- రోడ్డు ప్రమాదాలకు కారణం అవగాహనరాహిత్యం
- బేగంపేట టిటిఐ ఎసిపిఎన్ వెంకటేశ్వర్లు

**అంబర్ పేట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సిపి విశ్వ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం అంబర్ పేట లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ కళశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు - నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా యువత ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలుకోల్పోతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కొందరు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటుమూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ వి .రాంచందర్ మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్ట ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119/177, 184 ప్రకారం శిక్షార్హమైనది లేదా ఎఫ్ఏఆర్ యు/ఎస్ 281 బిఎన్ఎస్ కింద ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా వేయి రూపాయల జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ మిస్టర్.సంజయ్ ఠాకూర్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ రచన, పునీత్ వారి సిబ్బంది అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లెనిన్ బాబు, ఎస్.ఐ.వీర మల్లయ్య, అయాన్, కృష్ణ, టిటిఐ బేగంపేట హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ శ్రవణ్ కుమార్, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పూడూరులో ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు



**మేడ్చల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో ప్రతిష్టాపన చేసే విగ్రహాల ఊరేగింపును ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు వేద బ్రాహ్మణుల చేత ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపును చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద గోపూజ,వేదస్వస్తి,యాగశాల ప్రవేశము,దీక్షాధారణ, అఖండస్థాపన, పంచగవ్యప్రశన-మార్జన, త్రిశూల పూజ, నీరాజన మంత్ర పుష్పములు,అంకురార్పణ, అగ్నిమథనం-అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, భౌరీపూజ, ద్వాదశరాగాలాపన, జలాధివఆసము, క్షీరాధివాసము, నీరాజన-మంత్రపుష్పములు వంటి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయనిర్వాకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో నిర్వాకులు శేషి కుమార్, మార్కొంటీ కృష్ణ, జీ.పరమేష్, నందు, లక్ష్మణ్, గోపాల్ యాదవ్,తపాలా శేఖర్,పోతర్ల మహేష్, కిరణ్, తుపాకుల సాయి, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా నవీన్



**మేడ్చల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్ విజయం సాధించారు. నాలుగవ తేదీన వెలువడిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడిగా శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్ 62 ఓట్లతో గెలుపొందారు. గురువారం నవీన్ ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ.. తనకు ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేందుకు కృషి చేస్తానని నవీన్ తెలిపారు.

## నరాల, గుండె ఆసుపత్రి ఏర్పాటు అభినందనీయం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నరాల, గుండె సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడించారు. నరాల గుండె నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నరాల గుండె నూతన ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు అందుబాటు ధరలో వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం



**వలిగొండ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఎస్. సి. కాలనీకి చెందిన మచ్చ పాపయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో ఆ కాలనీలోని ఎస్సీ కాలనీ ఉన్నటువంటి వాళ్లందరం కలిసి ఎవరికి వారు తోచిన సహాయంగా ఆర్థిక సహాయం 25,500 రూపాయలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపాక ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే గణేష్



**కంటోన్మెంట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ఏడవ వార్డు తిరుమలగిరి లాలా మియా బస్తీ వాసుల నీటి సమస్య తీర్చడంకోసం పవర్ బోర్ వేశారు. గురువారం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో వేస్తున్న పవర్ బోర్‌వెల్ ను ఎమ్మెల్యే గణేష్ ప్రారంభించారు. ఈ ప్రాంతంలో నీటి సమస్య ఉందని స్థానికులు గతంలో ఎమ్మెల్యే కు తమ సమస్యను తెలిపారు. ఆయన ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కాలనీ వాసులు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## సంగం డైరీ సభ్యుడికి బీమా అందజేత



**బెల్లంకొండ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని సంఘం డైరీ పాల కేంద్రం నందు సభ్యుడైన సపావత్ రాములు నాయక్ గుండెపోటుతో హాస్పిటల్ నందు మరణించడం జరిగినది సంగం డైరీ వారి ఇన్సూరెన్స్ స్కీమ్ నందు సభ్యుడైనందువలన సపావత్ రాములు నాయక్ కి ఇన్సూరెన్స్ కింగ్ వర్తించినది కావున బెల్లంకొండ గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలు అందజేశారు. ఇన్సూరెన్స్ కింద వారికి 60 వేల రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపాలెం బీసీ పాయింట్ ఇన్చార్జి మేనేజర్ అయిన శ్రీనివాస రావు సూపర్వైజర్ సుధీర్, పాల కేంద్రం వెన్నా సీతారామిరెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన జంటకు నేతల ఆశీర్వాదం



**కడప, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** కడప జిల్లా దౌలతాపురం గ్రామం సి.కె.దిన్నే మండలానికి చెందిన ప్రతిమ వెంకట సురేంద్ర రెడ్డి ల వివాహానికి పలువురు నేతలు హాజరైనారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులు రెడ్డి, పంగా మల్లికార్జున, నిమ్మకాయల శివరామకృష్ణ నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు శ్రీనివాసులు రెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల కార్యక్రమంలో నాయకులు వెంకట సుబ్బరాయుడు సునీల్ కుమార్ రెడ్డి జయసుధ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ స్వరూప్ నగర్ లో.. ఆడవాళ్లు మీకు జోహార్లు కార్యక్రమం



**ఉప్పల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని సౌత్ స్వరూప నగర్‌లోని కమ్యూనిటీ హాల్ లో ఆడవాళ్లు జోహార్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆడవాళ్లు పాల్గొని ఎపిసోడ్స్ ను యాంకర్ రవి అద్భుతంగా నిర్వహించారు. నవనీత మహిళా సంగం ఆధ్వర్యంలో అయినవోలు కవితా శాస్త్రి, భాగ్యలక్ష్మి, పావని తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని మనీ ప్రైజ్లు,కప్పులు గెలుచుకున్నారు. ఆడవాళ్లు జోహార్లు కార్యక్రమంలో మహిళలు అత్యద్భుతంగా డ్యాన్సు చేస్తూ కేరింతల మధ్య కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీవాసులు శివప్రసాద్, మహేష్, శ్రవణ్ కుమార్ గౌడ్, బర్ల కృష్ణ తదితరులు ఆర్టిస్టు రవిని ఘనంగా సత్కరించారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం


### మండల కేంద్రంలో భారీ ర్యాలీ




**మద్దూర్, డిసెంబర్ 05 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలో మహిళా సమాఖ్య కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో స్థానిక ఎమ్మార్వో మహేష్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేము దివ్యాంగులమని మీరు ఎవరు బాధపడొద్దు, వికలాంగులు అంటే దేవుడితో సమానమని వారికి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నారాయణ, సీసీలు, కమిట్మెంట్ మండల కోఆర్డినేటర్ రాధమ్మ, ఎం వి ఎస్ ప్రతినిధులు, కిరణ్ కుమార్, కొత్తపల్లి మండల అధ్యక్షులు వెంకటయ్య, మండలంలోని అన్ని గ్రామాల నుండి 200 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

### తహసీల్దారు లక్ష్మీనారాయణ




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణ ఎమ్మార్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 6న కొత్తపల్లి చింతల, మన్నవరం, కలవగుట, 7న వెలంపాడు, యార్లపూడి, 9న పాతగుంట, మంగలకుంట, మేలచ్చూరు, 10న పాపనపల్లి, బ్రాహ్మణపల్లి, బీవీపురం, గొల్లపల్లి, మూర్తిపాళెం, 11న కొత్తూరు, కుంటిపూడి, రామానుజపల్లి, 12న ఇనగలూరు, పోలి, వాంపల్లి, భీమవరం, గోవిందరావుపల్లి, 13న ఎంపేడు, అమ్మచెరువు, వాగవేడు, కోనేరుగుంట, వెంగళంపల్లి, 16న మంగళపురి, ముద్దమూడి, అనంత పద్మనాభపురం, 17న ఉడమలపాడు, చెరకులపాడు, కమ్మకొత్తూరు, పెనుబాక, 18న ముచ్చివోలు, యర్రగుడిపాడు, బోడావారిపల్లి, 19న అక్కుర్తి, 20న ఓబులాయపల్లి, రెడ్డిపల్లి, నారాయణపురం, గుంటకిందపల్లి, 21న ఊరందూరు, 23న మద్దిలేడు, 24న అరవకొత్తూరు, 26న శ్రీకాళహస్తి, అప్పలాయగుంట, 27న పానగల్‌బీ చుక్కలనిడిగల్లు, 28న చెర్లోపల్లి, చెర్లోపల్లి వ్యవసాయకండ్రిగ, 30న చల్లపాళెం, రాచగున్నేరి, 31న కాపుగున్నేరి, ఎంఎంసీ కండ్రిగ, వచ్చే నెల 2న తొండమనాడు, ఎగువవీధి, దిగువవీధి, 3న అమ్మపాళెం, పుల్లారెడ్డికండ్రిగ, 4న సుబ్బానాయుడుకండ్రిగ, 6న రామలింగాపురం, బొక్కిసం పాళెం, 7న రామాపురం, 8న వేడాం, సహస్రలింగేశ్వర పురం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు జరుగుతాయని తహసీల్దారు లక్ష్మీనారాయణ తెలిపారు. భూ సమస్యలు ఉన్న వారు ఈ సదస్సులో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సురేష్



**వలిగొండ, డిసెంబరు 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ గత రెండు నెలల కింద తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఎన్నిక కావడం జరిగింది. తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ లో కీలకపాత్రను పోషించి వెలిమినేటి సురేష్ తనదైన ముద్రను గత పది సంవత్సరాలుగా కష్టపడి పార్టీకి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి, అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇచ్చిన కార్యక్రమాలు, ప్రతి కార్యక్రమం చేస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు గాని పార్లమెంట్ ఇన్చార్జులు గా పనిచేసి తన బాధ్యత నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా ఎగురని కాంగ్రెస్ పార్టీ జెండాను యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో జెండా ఎగురవేసి గెలుపులో తను కీలక పాత్ర పోషించి భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మండల స్థాయి నుండి అంచెలు అంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎన్నిక కావడం, తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయండి లేదంటే దిగిపోండి



### బీజేపీ నాయకుల డిమాండ్

**మల్కాజిగిరి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి లేదంటే అధికారం నుండి దిగిపోవాలంటూ బీజేపీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ పరిధి మౌలాలి డివిజన్ లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయబాబా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి హైడ్రా, వాక్ఫ్‌బోర్డ్ పేరుతో ప్రజలను భయపెడుతున్నది అన్నారు. ఆరు పథకాలను వెంటనే అమలు చేయాలి లేదంటే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. పథకాలు అమలు చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, శేఖర్ యాదవ్, డివిజన్ కార్యదర్శి శివ గౌడ్, బిజెపి నాయకులు ప్రసాద్ చౌదరి, దేవేందర్, లలితా దాక్షాయిని, మోహన్ రావు, రాజేశ్వరి లలిత శివ రాము రమేష్ శ్రీను రాజు కాజా వేణు, అనేకమంది బిజెపి కుటుంబ సభ్యులు ఈ నిరసన పాదయాత్రలో పాల్గొన్నారు.

# పెద్దఅంబర్ పేట్ లో 15 కోట్లతో అభివృద్ధి పనులు



### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 5(నిఘా న్యూస్)** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దఅంబర్ పేట్,పసుమాముల, కుంట్లూరులోని పలు వార్డులో సుమారు రూ.15 కోట్ల 4 లక్షలతో చేపట్టిన, చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం పెద్దఅంబర్ పేట్ లోని ఇందిరా గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ లు గ్యారల శ్రీనివాస్, మోతే మనమ్మ, వద్దేపల్లి విద్యావతి, బొర్ర అనురాధ, పసుల రాజేందర్, చల్లూరి మురళీధర్ రెడ్డి, సిద్ధంకి కృష్ణారెడ్డి, దేవిడి గీత, ఓరుగంటి సుజాత, జోర్క గీత, చెవుల హరిశంకర్, కందాడ అనుపమ, కో ఆప్షన్స్ సభ్యులు శంకరయ్య గౌడ్, హాజీరా బేగం, కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**పెబ్బేరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవీందర్, ఏఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ రామకోటి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్ ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వారన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి పరిపాలన పరంగా సిబ్బంది ఉండేందుకుగాను భవనం ఉండాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించనున్నారని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి,చిన్న కిష్టన్న, వేణు రెడ్డి, రాజశేఖర్, రాంపోగు ఆంజనేయులు, ధారపోగు వెంకటేష్, కటికల బీసన్న, దాది శేఖర్, ప్రకాష్, రామాంజనేయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తుమ్మల



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 5(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని పిగ్లిపూర్ గ్రామానికి చెందిన తుమ్మల ప్రణీత్ యాదవ్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తనకు మద్దతు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రణీత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## తొలగిన డ్రైనేజీ ఇబ్బంది



**నారాయణపేట, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద పూర్ణ గ్రామంలో సంవత్సరాల నుండి మురుగు నీళ్లు రోడ్డుపై నిలవడంతో, ఇబ్బంది తొలగించిన గ్రామ ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి యు. శివకుమార్. మురుగు నీళ్ల నుంచి విద్యార్థులు గ్రామ ప్రజలు ఇబ్బంది తొలగించిన ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శికి విద్యార్థులు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. పెద్ద పోర్ల గ్రామానికి ఇన్చార్జిగా ఉన్న యు. శివకుమార్ కు ఇదే గ్రామానికి పంచాయతీ సెక్రటరీగా ఉంచాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



**నారాయణపేట, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో ఉన్న గ్రామాల నుంచి ప్రభుత్వము ఉచితంగా ప్రతినెల పంపిణీ చేసే బియ్యం అక్రమంగా ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న బియ్యం వ్యాపారులు నిఘా పెట్టేవారు అక్రమ బియ్యం తరలుతున్న సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు నిఘా పెంచాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికారికి విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర నిదులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు

### బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** బైక్ ర్యాలీలో భారీగా తరలి వచ్చిన బిజెపి కార్యకర్తలు సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు జరుగుతున్నాయి. అని ఏడాది గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదని ఇచ్చిన వాగ్దానాలు మరచి రాష్ట ప్రజలకు ఏమి చేయలేక కేంద్రమంత్రులను విమర్శించడమే పనిగా పెట్టిందని తెలంగాణ ప్రజలకు ఇస్తానన్న ఆరు గ్యారంటీలు ఎక్కడ అని మహిళభృతి ఆటో కార్మికుల భృతి రైతులకు రైతుబంధు ఇవ్వలేక పోయారని ఆసరా పింఛన్ పెంపు ఎందుకు చేస్తాలేరని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి అయిన కేంద్ర ప్రభుత్వం సహకారం లేనిది జరగలేదని కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు తీర్చక పోతే రాష్ట్ర ప్రజలకోసం బిజెపి పోరాటం చేస్తుందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్,గోపు బాలరాజు రేగుల మల్లికార్జున్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి కెడెట్లకు ఫైరింగ్ లో శిక్షణ



**వరంగల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 4వ తెలంగాణ ఎన్ సి సి వాయు విభాగం వరంగల్ వారెంట్ ఆఫీసర్ శర్మ, కర్పరల్ ఫణి ఆధ్వర్యంలో ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖిలా వరంగల్, జెడ్ పి హెచ్ ఎస్ వర్ధన్నపేట్ కు చెందిన 45 మంది ఎన్ సి సి కెడెట్లకు గురువారం ఫైరింగ్ లో శిక్షణను మామునూరులోని ఎయిర్ ఫీల్డ్ లో ఇచ్చారు. థర్డ్ ఆఫీసర్ చింతం నాగరాజు, ఫస్ట్ ఆఫీసర్ మనుజేందర్ రెడ్డి, వెపన్ ట్రైనింగ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు .22 రైఫిల్ తో ఫైరింగ్ చేసి ఉత్తమ ప్రతిభను కనబరిచారని వారన్నారు. అనంతరం మామునూరు సిఐ రమేష్, సిబ్బందితో కలిసి శిక్షణ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి, దేశ రక్షణలో భాగస్వాములు కావడానికి సైన్యంలో చేరాలని పిలుపునిచ్చారు.

# ఏనుగుల కట్టడికి వినూత్న ఆలోచన

- విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే
- ఆచరణకు సాధ్యమైతే పరిశీలించాలని సిఫారసు



**పలమనేరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పడమటి ప్రాంతంలో ఏనుగుల దాడులతో పంట ప్రాణ నష్టాన్ని ఓ చిన్న పరికరం ఏర్పాటుతో నివారించేందుకు వీలుంటుందని ఓ విద్యార్థిని వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. పలమనేరు మున్సిపల్ పరిధిలోని గొబ్బిళ్ళ కోటూరు గ్రామానికి చెందిన నాగరాజు, సుధాల కుమార్తె రజిని ఈ ప్రయోగాత్మక పరికరం యొక్క పని తీరుపై పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గురువారం కలసి వివరించింది. వేము ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ట్రిపుల్‌ఈ చదువుతున్న రజినికి ఈ ప్రాంతంలో నిరంతరం జరుగుతున్న ఏనుగుల దాడులను ఎందుకు అరికట్టలేమనే ఆలోచన మొదలైంది. దీంతో ఏనుగులు ఎక్కువ భయందోళన చెందే అంశాలపై దృష్టి సారించింది. ఆ దిశగా ఓ వినూత్న పరికరం ఏర్పాటుతో ప్రయోజనం ఉంటుందని ప్రాజెక్టు ను రూపొందించి మ్మెల్యేకు వివరించింది. ప్రధానంగా ఏనుగులు తేనేటీగలు, అగ్గితో పాటు క్రూర మృగాలైన పులి, సింహం లాంటి విషయాలకు భయపడుతాయన్న విషయం గ్రహించి లేజర్ ట్రిపుల్ టెక్నిక్ (త్రీడి బొమ్మల ప్రదర్శన) ప్రయోగం ద్వారా ఏనుగులను దారి మళ్ళించేందుకు వీలుంటుందని ఆ విద్యార్థినీ వివరించింది. అతి తక్కువ ఖర్చుతో కెమెరాలాంటి పరికరాన్ని రైతులు తమ పోలాలల్లో ఏర్పాటు చేసుకుంటే ఏనుగుల దాడులను దాదాపుగా నివారించేందుకు వీలుంటుంది. ఈ పరికరం ఏర్పాటుతో తేనెటీగలు, క్రూర మృగాలు తిరుగుతున్న శబ్దాలతో కూడిన దృశ్యాలు ఏనుగులకు కనిపించడం జరుగుతుంది. మరోవైపు ఆ పరికరం రైతుల సెల్ ఫోన్ లకు అనుసంధానం చేయడం ద్వారా అందులోని ప్రత్యేక సెన్సార్లు ఏనుగులు పొలాల్లోకి ప్రవేశించగానే మెసేజ్ అలెర్ట్ సైతం వచ్చే వీలుంటుంది. కాబట్టి దీనిని అమలు చేస్తే పంట ప్రాణ నష్టాలను అరికట్టేందుకు వీలుంటుందని ఆ విద్యార్థిని ఎమ్మెల్యే వివరించింది. దీంతో ఆ విద్యార్థినిని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అభినందించి, ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా విద్యార్థి ఆలోచనను డిఆర్ఓ భవాని కి వివరించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆచరణ చేసెందుకు వీలుంటే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యారినీతో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, పలమనేరు ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**తిరుపతి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** 35వ డివిజన్ పరిధిలోని భవానినగర్ లో వివిధ పనులకు గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో 35వ డివిజన్ లో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు పగిలి పోవడంతో వాటిని మార్చడం, రోడ్డు ప్యాచ్ వర్క్స్ కోసం 33లక్షలు మంజూరు చేసింది. ఈ పనులకు గురువారం టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ నేతృత్వంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. నగరంలోని యాభై డివిజన్ లను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష,టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్,శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, మబ్బు దేవనారాయణ రెడ్డి, పొలకల మల్లిఖార్జున్, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్,రాజా రెడ్డి,మాజీ కౌన్సిలర్ నాగభూషణం, ఆర్సీ శ్రీనివాస్, ఎస్వీఎం శ్రీధర్, సుబ్బు యాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతగల నేత ఊట్ల సాంబయ్య

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు



**మధిర, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** నిబద్ధతగల కమ్యూనిస్టుగా, ఆదర్శ ప్రజా ప్రతినిధిగా ప్రజా మననలు పొందిన సిపిఐ సీనియర్ నాయకులు ఊట్ల సాంబయ్యను మడుపల్లి గ్రామం మరువబోదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. మడుపల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఊట్ల సాంబయ్య 11వ వర్ధంతి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మధిరలో మడుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఊట్ల సాంబయ్య చేసిన కృషి ఎనలేనిది అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించేవాడు అన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మధిరలో సిపిఐ పార్టీని నిర్మించడంలో ఊట్ల సాంబయ్య కీలకపాత్ర పోషించాడన్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకులని ప్రజల ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు,బెజవాడ రవిబాబు, మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,జిల్లా సమితి సభ్యులు పెరుమల్లపల్లి ప్రకాశరావు,ఎంఎ రహీం, మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు,సిపిఐ మండల నాయకులు రంగు నాగ కృష్ణ,అన్నవరపు సత్యనారాయణ,ఊట్ల కామేశ్వరరావు ఊట్ల మరుంధతి తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారుల.. నిర్మాణ వ్యయం వివరాలపై ప్రశ్నించిన ఎంపీ

### లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్రమంత్రి గడ్కరీ



**ఖమ్మం, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారుల ప్రస్తుత నిర్మాణ పరిస్థితి ఏంటని.. కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల వివరాలు ఏంటని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభ లో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం ఈ మేరకు మాట్లాడగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీ సమాధాన మిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా అవసరాల మేరకు పూర్తి స్థాయిలో రోడ్లు, జాతీయ రహదారుల నిర్మాణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహకారం తో పాటు కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరము వరకు రూ. 4, 494కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రుద్రంపూర్ - భద్రాచలం సెక్షన్ పనులు, ఇంకా వివిధ ప్రాంతాల్లో.. హైదరాబాద్- భూపాలపట్టణం రహదారి పనులు, మహబూబ్ నగర్ - చించోలి రహదారి విస్తరణ పనులు తిరుమలగిరి - సూర్యాపేట రోడ్డు విస్తరణ ఇలా రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్నీ సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని వివరించారు.

## పిడుగు పాటుకు గేదె మృతి



**మద్దూర్ , డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఉమ్మడి మద్దూరు మండలంలోని భూనీడ్ గ్రామ శివారులోని రైతు ఆనెమ్ వెంకటయ్య పొలం దగ్గర పిడుగు పాటుకు గేదె మృతి చెందిందని రైతు కన్నీరు పెడుతూ వివరించాడు. స్థానికుల వివరాల ప్రకారం రైతు వెంకటయ్య తన వ్యవసాయ పొలం దగ్గర గురువారం పడిన ఆకాల వర్షానికి గేదెపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. సుమారు గేదె విలువ 60 వేల రూపాయల వరకు ఉంటుందని రైతు తెలిపారు.

## గురువాయురప్ప.. ట్రస్ట్ బోర్డు తీరుపై భక్తుల నిరసన ధర్నా

- దేవాలయంలో పడిపూజ నిర్వహించడంలో ట్రస్ట్ బోర్డ్ నిర్లక్ష్యం
- పడిపూజకు భక్తుల నుండి రూ.6500 వసూలు



**అంబర్ పేట్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డు వ్యవహరిస్తున్న తీరుపై భక్తులు, అయ్యప్ప స్వాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ట్రస్ట్ బోర్డ్ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అయ్యప్ప దీక్షల సందర్భంగా దేవాలయంలో పడి వెలిగించే విషయంలో సైతం ట్రస్ట్ బోర్డ్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రతి ఏడాది నవంబర్ 16వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు దీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి రోజు సాయంత్రం 8.30 గంటల ప్రాంతంలో దేవాలయంలో పడి వెలిగించే సాంప్రదాయం ఉంది. అయితే ఈ సమయంలో అయ్యప్ప స్వాములు, భక్తులు డబ్బులు చెల్లించి పడిపూజను బుక్ చేసుకుంటారు. దీనికిగాను ట్రస్ట్ బోర్డ్ పడికి రూ.3000, దీపం వెలిగించడానికి రూ.1500, దేవాలయ ఆవరణలో అల్పాహారం పెట్టినందుకు క్లీనింగ్ పేరుతో మరో రూ. రెండు వేలు ట్రస్ట్ బోర్డ్ ముక్కు పిండి వసూలు చేస్తుంది. అయితే మధ్య మధ్యలో పడి బుకింగ్ ఉండదు. అయితే నిబంధనలు ప్రకారం ఆరోజు ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో దేవాలయంలో పడి పూజను నిర్వహించాల్సి ఉంది. కానీ గురువాయురప్ప శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని భక్తులు, అయ్యప్ప స్వాములు ఆరోపిస్తున్నారు. ట్రస్ట్ డబ్బులు ఖర్చవుతాయని సభ్యులు పడి వెలిగించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వారు మండిపడుతున్నారు. అదేవిధంగా గురువారం రాత్రి పడిని ఎవరు బుక్ చేసుకోలేదని,ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించాల్సి ఉండగా వారు పట్టించుకోలేదని భక్తులు ఆరోపించారు. దీంతో మహేశ్వరి అనే అయ్యప్ప భక్తురాలు, అయ్యప్ప స్వాములు ట్రస్ట్ బోర్డ్ తీరును నిరసిస్తూ దేవాలయంలో ఆందోళనకు దిగారు. ట్రస్ట్ బోర్డ్ నిర్లక్ష్యంపై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేయడానికి భక్తులు రంగం సిద్ధం చేశారు. చివరకు భక్తురాలు మహేశ్వరీ భక్తులతో కలిసి స్వయంగా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఆత్కూరు స్టేషన్ లో జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు




**గన్నవరం, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు (ఐపీఎస్) ఆత్కూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలు నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డిఎస్పీ సిహెచ్ శ్రీనివాస్ రావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో గల వివిధ రకాల నేరాలలో సీజ్ చేయబడిన వాహనాలను తనిఖీ చేశారు. వాటికి ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి, ఆ వాహనాల వివరాలు, కేసుల పూర్వాపరాలు అన్నిటినీ చూసి, అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు జారీ చేశారు. అందులో ముఖ్యంగా ప్రతి స్టేషన్ లో రిసెప్షన్ విధులు నిర్వహించే సిబ్బంది ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధుల సమస్యలను సానుకూలంగా విని వాటిని సామరస్యంగా పరిష్కరించాలని తెలిపారు. నమోదు చేసిన కేసులను త్వరితగతిన విచారించి ఫిర్యాదు దారులకు చట్టపరమైన పరిష్కారం అందించాలని, పెండింగ్ కేసులలో విచారణ వేగం పెంచి, త్వరితగతిన కోర్టుకు నివేదికలు అందించాలని తెలిపారు. రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ షీట్స్ ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుని వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. తాళాలు వేసిన ఇళ్ల రక్షణ కోసం యల్.హెచ్.యమ్.యస్ వ్యవస్థను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

## నోబెల్ ఎన్జీవో అవార్డు అందుకున్న దంతూరి




**వలిగొండ, డిసెంబరు 5(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన దంతూరి యాదయ్య భాగ్యమ్మల మొదటి సంతానమైన దంతూరి సురేష్ కుమార్ చిన్నతనంలోనే పోలియోతో అంగవైకల్యం చెందినాడు. అప్పట్లో వసతులు లేని సమయంలో హైదరాబాదులోని ప్రభుత్వ వికలాంగుల వసతి గృహంలో తన చదువును కొనసాగించి ఉన్నత చదువులు చదివి తనకున్న ఆశయంతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురి చేతుల మీదుగా అవార్డులు అందుకునేవాడు. ఎన్జీవో నోబుల్ పురస్కారాన్ని రాజ్ భవన్ లో ఈ నెల మూడో తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతిలో మీదుగా ప్రపంచ అంగవైకల్ల దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును రాష్ట్ర గవర్నర్ సురేష్ కుమార్ కు అందజేశారు. నోబుల్ ఎన్జీవో పురస్కారం అందుకున్న సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తూ పలువురికి తన వంతు సహకారం అందిస్తూ కంప్యూటర్ శిక్షణలో వివిధ కోర్సులలో సర్టిఫికెట్లు అందజేస్తూన్నారు. గత 20 సంవత్సరాలుగా దాదాపుగా 20 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పనకు తోడుపడి నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణతో విద్యార్థులు వివిధ రకాల ఉద్యోగాలను చేస్తూ ఉన్నారు. తన వంతు బాధ్యతగా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు.

## జంక్షన్ సుందరీకరణను ప్రారంభించిన మంత్రి సురేఖ



**వరంగల్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ రంగశాయిపేటలోని ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ సుందరీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ విచ్చేసి ప్రారంభించిన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి, కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని లతోపాటు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేను కార్పొరేటర్ గుండు చందన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ డివిజన్ అధ్యక్షులు ఏ సాంబేషం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగోడ్డు అనిల్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, కర్ర కుమార్, మజ్జిగ తిరుమల్, విలాసాగరం శ్రీనివాస్, జింక రమేష్, పాలకుర్తి సుమన్, శంకేసి అనిల్, వడ్డే శిరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చింతపట్ల కమలాకర్, అభివృద్ధి కమిటీ కార్యవర్గ కమిటీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో సమస్యల పరిష్కారం

### నేటి నుండి ప్రారంభం

### కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సమీక్ష



**తిరుపతి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న రెవిన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కారం కావాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అధికారులకు సూచించారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం సాయంత్రం రెవిన్యూ అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గంలో రెవిన్యూ సదస్సులను దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా గుర్తించే సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రధానంగా పలమనేరు పట్టణంలోని గంటావురు, గడ్డురు కాలనీలలో అక్రమ పట్టాల అంశంపై జరుగుతున్న విచారణ వేగవంతం కావాలని, ఖాళీ స్థలాలను గుర్తించినట్లయితే అర్హులైన పేదలకు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇక చౌక దుకాణాల పునర్విభజన ప్రక్రియ పై చర్చించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ, డి.ఆర్.డి.ఏ ఇంచార్జ్ పీడీ శ్రీదేవి, పలమనేరు ఆర్డీవో భవాని, తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు..

- ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండిపాటు



**దమ్మపేట, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అరెస్టును అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని తెలంగాణలో అక్రమ అరెస్టులకు అడ్డగా మారిందని ప్రశించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టి అణిచివేతకు గురి చేస్తున్నారని విమర్శించారు. దుర్మార్గమైన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఎడది పూర్తయినా హామీల అమలులో పూర్తిగా విఫలమైన విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని. అతి తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తున వ్యతిరేకతను మూటకట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని. ఇదేంటని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ వారిపై కేసులు పెడుతున్నారని ప్రతి చోట ప్రజలు తిరగబడుతుంటే ఏం చెయ్యాలో అర్థం కాక అణచివేయాలని ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతున్నారని, మాజీ ఎమ్మెల్యే మెచ్చ గురువారం ఒక ప్రకటనలో అన్నారు.

## ఘనంగా సీఎం కప్ క్రీడల పోటీలు

### ఏర్పాట్లపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష



**పటాన్ చెరు, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలపై నియోజకవర్గ పరిధిలోనిఅన్నిస్థాయిల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, యోగ తదితర అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలపై ఆసక్తి కలిగిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అండర్ 14, అండర్ 18, సీనియర్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామ పంచాయతీ స్థాయిలో, డిసెంబర్ 10, 11, 12 తేదీలలో మండల, మున్సిపల్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడా పోటీలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.



## హరీష్ రావుకు సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యేలు

**గచ్చిబౌలి, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ని అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన విషయం తెలుసుకొని పెద్ద సంఖ్యలో అక్కడకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకొని హరీష్ రావుని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఉన్న మాజీ మంత్రి హరీష్ రావును, ఎల్ఓపీ మధుసూదనా చారి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే లు బండారి లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి జనార్ధర్ రెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, పల్లె రవికుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, గోసుల శ్రీనివాస్, కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు, ఇతర బీఆర్ఎస్ నాయకులు కలుసుకొని సంఘీభావ ప్రకటించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రేషన్ బియ్యం అక్రమాలపై సిఐడి విచారణ

**మంత్రి నాదెండ్ల మనోహర్**



**విశాఖపట్నం, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా పై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే తాజాగా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సీబి సిఐడి విచారణకు ఆదేశించారు. అక్రమార్కులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు.ఈ మేరకు ఆ బియ్యం ఎక్కడినుంచి వస్తున్నాయి, ఎవరు విదేశాలకు తరలిస్తున్నారనే అంశాలపై సిఐడి విచారణ చేయనుంది.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**కీసర ఎంఆర్ఓ ఆవేశం**



**కీసర, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** అక్రమ కట్టడాలపై కీసర మండలం అధికారులు ఉక్కుపాదం మోపారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి కుందనపల్లి గ్రామ పరిధిలోనీ సర్వే నెంబర్ 15, వీకర్ సెక్షన్ కాలనీ లో గత వారంరోజుల క్రితం అక్రమ ఇండ్ల అక్రమంగా నిర్మించిన ఇండ్లను జేసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా కీసర ఎంఆర్ఓ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలకు పాటుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వానికి సంబంధించిన భూములలో అక్రమ కట్టడాలు ఉంటే వెంటనే నాకు సమాచారం ఇవ్వాలని ఎంఆర్ఓ తెలిపారు. అక్రమ కట్టడాలపై స్పందించిన కీసర ఎంఆర్ఓ పై పలువురు ప్రశంసలు వర్షం కురిపించారు.

## నిరుద్యోగ కళాకారులకు...

# న్యాయం జరుగుతుంది

● తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ జి. వెన్నెల ● పదేండ్ల పరిపాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను మోసం చేసింది : దరువు అంజన్న





**హైదరాబాద్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న కూతురు వెన్నెలకు తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్‌గా నియమించడం హర్షించదగ్గ విషయమని కళాకారులు కొనియాడారు. రవీంద్ర భారతి వేదికగా చైర్మన్ వెన్నెలను తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులేనని కానీ తెలంగాణ సాధించిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో కళాకారులను మోసం చేస్తూనే వచ్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. 2015లో దగాపడ్డ కళాకారులు ఉద్యమాలు చేపడితే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా సభలు పెట్టకుండా అరెస్టులు చేసి కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని అన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగం చేస్తున్న 550 మంది కళాకారులలో 200 మంది ఫేక్ కళాకారులు డబ్బింగ్ కళాకారులు వున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు అనుమోజు వెంకన్న మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకు నష్టాలను ఎదుర్కొని ఉద్యమాన్ని నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సైతం మాకు ఉద్యోగాలు ఇస్తానని గతంలో చెప్పారని ఆయన తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన నకరికంటి కిరణ్ మాట్లాడుతూ పాటే ప్రాణంగా, పాటను నమ్ముకొని బతుకుతున్న కళాకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక వెలుగులు నింపుతుందని దానికి వెన్నెలమ్మ సారధిగా వ్యవహారిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెన్నెలను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ గద్దర్ వారసురాలిగా ప్రతి కళాకారునికి నేను తప్పక న్యాయం చేస్తానని అన్నారు. పాటని నమ్ముకుని బతుకుతున్న కళాకారుల కళ్ళల్లో బాధను చూస్తుంటే నాకు ఎంతో బాధేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## జనవాసాల మధ్య చర్చి నిర్మాణం

- కోర్టు నోటీసులను లెక్కచేయని జిహెచ్ఎంసి
- అక్రమ కట్టడాన్ని ప్రోత్సహిస్తున్న ఉప్పల్ టౌన్ ప్లానింగ్
- ఉప్పల్ కార్యాలయం ముందు కాలనీ ప్రతినిధుల ధర్నా




**ఉప్పల్, డిసెంబర్ 5(నిఘా న్యూస్):** అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ వివిధ కాలనీల అసోసియేషన్‌ల ప్రతినిధులు గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు గణేష్ నగర్‌లో చర్చికి సంబంధించిన పనులు కోర్టులో ఉండగా దగ్గర ఉండి ఒక వర్గానికి చెందిన వారికి కొమ్ము కాస్తూ పనులు కానిస్తున్నారు. చాలాసార్లు అధికారుల దగ్గరికి విచ్చేసి కోర్టు నుంచి కూడా నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ నోటీసులను కూడా అధికారులు ధిక్కరించి వారికి తొత్తులుగా మారి పనిచేస్తున్నారని, ఆదివారం వచ్చిందంటే వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుంది. చర్చి రెసిడెన్షియల్ పర్మిషన్ ఉందని ఆ రెసిడెన్షియల్ పర్మిషన్‌తోని చర్చిని స్థాపించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కరించక పోవడం వల్లే జిహెచ్ఎంసి ముందు పది కాలనీల ప్రెసిడెంట్లు జిహెచ్ఎంసి ముందు ధర్నా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించక పోతే పది కాలనీల ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చేసి చర్చి ముందు బైఠాయించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు శ్రీధర్ గుప్తా, గణేష్ నగర్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, అంజిరెడ్డి, సీతారామ చారి, సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మణ చారి, రామయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్... దేవాలయం హుండీలో పలు దేశాల కరెన్సీ

**170 రోజుల హుండీ ఆదాయం 57 లక్షల 63 వేలు**



**సరూర్‌నగర్, డిసెంబర్ 5 (నిఘా న్యూస్):** ప్రాచీన ఆలయమైన కర్మన్ ఘాట్ అభయాంజనేయ స్వామి దేవాలయ 170 రోజుల హుండీ ఆదాయం 57, 63, 708 తో పాటు పలు విదేశీ కరెన్సీ వచ్చినట్లు ఆలయ ఈఓ యన్ లావణ్య తెలిపారు. గురువారం జిల్లా దేవాదాయ శాఖ కమీషనర్ టి శేఖర్ పర్యవేక్షణలో సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కించినట్లుగా వెల్లడించారు. గత 170 రోజుల హుండీ ఆదాయంలో ఇండియన్ కరెన్సీతో పాటు 183 యూఎస్ డాలర్లు, 5 యూరోలు, 200 ఒమన్ రియాల్స్, 1బహ్రెయిన్ దీనార్, 235 అరబ్ దిర్హామ్స్, 10 ఆస్ట్రేలియా డాలర్లు, 75 న్యూజిలాండ్ డాలర్లు, 10 గ్రేట్ బ్రిటన్ పౌండ్స్, 5 సింగపూర్ డాలర్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ లెక్కింపులో ఆలయ అర్చకులు కె అంబయ్య, కె సంతోష్ కుమార్, ఎస్ శ్రవణ్ కుమార్, సిబ్బంది వెంకటయ్య, రమాదేవి, వేణుగోపాల్, స్వాతి, మాజీ ధర్మకర్తలు చీర తిరుమలేష్, బబ్బూరి ఆనంద్ గౌడ్, మేకల యాదగిరి, శ్రీ భ్రమరాంబికా సేవా సమితి వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంద్రన్న కాలనీలో అడ్డగోలుగా అక్రమ కట్టడాలు

**అనుమతులకు మించి అదనపు అంతస్థుల నిర్మాణాలు**



**కుత్బుల్లాపూర్, 5 డిసెంబర్ (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట ఇంద్రన్న కాలనిలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా సాగుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన అధికారులు ముడుపులకు అలవాటు పడి అక్రమ కట్టదాలకు ఆజ్యం పోస్తున్నారని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిజాంపేట్‌లో పలువురు అక్రమ నిర్మాణదారులు బరితెగిస్తున్నారు. తమకు రాజకీయ నేతల అందదండలు ఉంటే చాలు ఎన్ని ఫ్లోర్లు అయినా వేసుకోవచ్చనే రీతిలో ఫీలవుతున్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా, అనుమతులకు మించి భారీ అక్రమ కట్టడాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి వెంటనే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానికలు డిమాండ్ చేశారు.

## రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో గళమెత్తిన ఓబీసీలు



**న్యూఢిల్లీ,డిసెంబర్5 (నిఘా న్యూస్):** రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయాలని, జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్ళడం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రకులాల వారికి (ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉన్నవారికి) ఉద్యోగాలు వచ్చాయని అగ్రకులాల జనాభా ఆరు శాతం ఉంటే వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని,కానీ దేశ వ్యాప్తంగా ఓబీసీల జనాభా 50శాతం పైగా ఉంటుందని రిజర్వేషన్ల శాతం మాత్రం 27శాతం మాత్రమే కనుక ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వీ.హనుమంతరావు బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కుందారం గణేశ చారి, అయిలి వెంకన్న, ఈడిగ శ్రీనివాస్ నరసింహ నాయక్, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు నోటీసులు




**సిద్దిపేట,డిసెంబర్5 (నిఘా న్యూస్):** ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచి ఆజ్యం పోస్తున్న పంచాయితీ కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్, లీలలపై గత నెల ఇరవై ఐదున, ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు అనే కథనానికి స్పందించిన మండల ప్రజా పరిషత్ అధికారులు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం జప్తి నాచారం గ్రామ పంచాయితీ పరిధిలో అక్రమంగా మాజీ సర్పంచ్ సోదరుడు చేపడుతున్న ఇంటి నిర్మాణ పనులపై అభ్యంతరకర నోటిస్ ను జారి చేశారు. పదిహేను రోజుల వ్యవధిలో అక్రమ నిర్మాణంపై ఎవరైనా అభ్యంతరాలను మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లి చర్యలు తీసుకుంటా మన్నారు.

## రైతులు ప్రకృతి సేద్యం వైపు ఆసక్తి చూపాలి

- ప్రపంచ నేల దినోత్సవంపై అవగాహన
- వ్యవసాయ అధికారి బండి ప్రమోద్



**ధర్మపురి, డిసెంబర్ 5(నిఘా న్యూస్):** నేలల స్వభావాన్ని బట్టి పంటలు వేసుకోవాలని, రైతులందరూ రసాయనిక మందులు వాడకుండా ప్రకృతి సేద్యం వైపు ఆసక్తి చూపాలని ధర్మారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ రైతులను కోరారు.రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం పై అవగాహన సదస్సు నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు తీసే పద్ధతి పై వారికి అవగాహన కల్పించారు. పొలాల్లో మట్టి నమూనాలు రైతులు స్వచ్ఛందంగా మాకు అందించి మా ద్వారా మట్టి పరీక్షలు చేసుకొని వారి నేల స్థితి అధ్యయనం చేయించుకోవాలన్నారు. మన మట్టిలో వుండే పోషకాలు ఏమిటి, సాగు భూములు బాగుండాలంటే వాటిని ఎలా నిర్వహించుకోవాలి. అనే విషయాలపై రైతులు శ్రద్ధ చూపాలన్నారు.సేంద్రియ కర్బనాన్ని మూడు స్థాయిల్లో తక్కువ - 0.50శాతం లోపు, మధ్యస్థం - 0.50-0.75 శాతం మధ్య, అధికం - 0.75 శాతం కన్నా ఎక్కువ లెక్కిస్తారు. రైతుల పంట క్షేత్రాల్లో మట్టి నమూనాలను సేకరించి చేసిన పరీక్షల ఫలితాలను గతంలోనే రైతులకు అందజేశామన్నారు. భూసార పరీక్షలతో రైతులకు అనేక ప్రయోజనాలున్నాయన్నారు. పంట క్షేత్రాల్లోని మట్టిని సేకరించి భూసార పరీక్ష చేయించిన తరవాత ఫలితాలకు అనుగుణంగా పంటలు సాగు చేసి మంచి దిగుబడులు సాధించడానికి అవకాశం ఉందన్నారు. పంట క్షేత్రంలోని మట్టిలో ఎంత మోతాదులో భూస్వరం, నత్రజని, పొటాష్, సూక్ష్మ పోషకాలు ఉన్నాయనే విషయం వెల్లడవుతుందన్నారు. ఆ ఫలితాలను బట్టి పంటల మార్పు, సాగుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దొంగతుర్తి క్లస్టర్ వినీత్, ఏఈఓ కట్టికనపల్లి క్లస్టర్ సతీష్, ఏఈఓ ధర్మారం క్లస్టర్ అఖిల, ఏఈఓ మేడారం క్లస్టర్ అజిజ్ ఖాన్, ఏఈఓ మల్లాపూర్ క్లస్టర్ కొక్కుల శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com